W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

22-4-2025



## భట్టి విక్రమార్క మార్క్



- చింతకాని-ముదిగొండ మండలాలకు కొత్తరూపు
- త్వరలో చింతకాని వ్యవసాయ మార్కెట్ నిర్మాణం
- మాత్కేపల్లి, జగనాథపురం గ్రామానికి మార్కెట్ రూపంలో మహర్దశ
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు.. భట్టికి జేజేలు

05


## సీతారాములను దర్శించుకున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



07

తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ ప్రముఖ నేత కల్వకుంట్ల కవిత సోమవారం భద్రాచలం లోని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించు కున్నారు. ఆలయ ప్రాంగణానికి ఆమె రాగానే అర్చకులు, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. పూజారుల వేద ఘోషల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రజావాణి పట్టదా..?



06

- గ్రీవెన్స్ డే కి గైర్హాజరైన కొందరు అధికారులు
- ప్రభుత్వ లక్ష్యం నీరుగార్చే ప్రయత్నం
- కలెక్టర్ ఆదేశాలు పట్టవా..?

ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు, ప్రజలకు అధికారులందరు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణికి కొందరు అధికారులు దూరంగా ఉంటున్నారు.. కూసుమంచి మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు హాజరవ్వడం లేదు. వారు అసలు కార్యక్రమానికి నెలలో ఎన్నిసార్లు హాజరవుతున్నారనేది కూడా అంతుబట్టకుండా ఉంది. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరుకావడం లేదు.



ఏసీబీకి చిక్కినసిఐ సతీష్ కుమార్, విలేకరి గోపి

# ఏసీబీకి చిక్కిన మణుగూరు సీఐ

## ...ఓ ఛానల్ విలేకరి పోలీస్ స్టేషన్ లోనే ఏసీబీ రైడ్

- ఓ భూమి కేసు విషయంలో నాలుగు లక్షల లంచం డిమాండ్
- రూ,లక్ష ఇచ్చేందుకు వచ్చిన విలేకరి..పట్టుకున్న ఏసీబీ
- మొన్న భద్రాచలం.. నేడు మణుగూరు ..
- భద్రాద్రి జిల్లాలో అలజడి

02

ఖమ్మం, మణుగూరు

ఏసీబీ దాడులతో హడలెత్తిస్తోంది. భద్రాచలం స్టేషన్‌లో లంచావతారంపై దాడిచేసి సీఐని పట్టుకున్న ఉదంతం మరువక ముందే మణుగూరు సీఐ అడ్డంగా బుక్కయ్యాడు. లంచాలకు పోలీస్ట్ స్టేషన్లనే అధికారులు అడ్డాలుగా చేసుకోగా, ఏసీబీ డీఎస్పీ రమేష్ దాడులతో దడపుట్టిస్తున్నారు. లంచావతారుల వెన్నులో వణుకు పుట్టిస్తున్నారు. ఏసీబీ వలలో మణుగూరు పోలీస్ సి.ఐ సతీష్ కుమార్‌తో పాటు ఓ ఛానల్‌లో పనిచేస్తున్న గోపి సోమవారం చిక్కారు.



# బూటకపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

**మహా భద్రాచలం:** బూటకపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ నుండి తెలంగాణా రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి బి ఆర్ ఎస్ కార్యకర్త పై ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. వరంగల్ లో జరిగే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ నేపథ్యంలో ఉద్యమకారులను, కార్యకర్తలను కలిసేందుకు భద్రాచలం వచ్చిన కవిత ముందుగా భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారిని దర్శించుకుని అమ్మవారికి సారె సమర్పించారు. అనంతరం హరిత హొటల్ లో ఏర్పాటు చేసిన తెలంగాణా రాష్ట్ర ఉద్యమకారులు, కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఉద్యమ కారులది, బి ఆర్ ఎస్ పార్టీ ది రక్త సంభందం అని పేర్కొన్నారు. ఉద్యమ కారులు లేకపోతే తెలంగాణా ఆవిర్భవించేదే కాదని అన్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు బి ఆర్ ఎస్ ను ఆదరించకపోయినా... కెసిఆర్ జిల్లాలో3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించారని అన్నారు. 70 లక్షల సభ్యత్వాలు కల అతిపెద్ద రాజకీయ పార్టీ బి ఆర్ ఎస్ అని, ప్రతి కార్యకర్త తలెత్తుకుని జీవించేలా బి ఆర్ ఎస్ చేస్తుందని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. కెసిఆర్ ను మళ్ళీ ముఖ్యమంత్రిగా చూడాలని మనమందరం కష్టపడాలని కోరారు. పార్టీ లోకి వలస వచ్చిన నాయకులు వారికి ఇష్టం వచ్చిన వారికి పదవులు కట్టబెడుతూ, ఉద్యమ కారులను పట్టించుకోవడం లేదని ఉద్యమకారులు ఎమ్మెల్సీ కవిత ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ వాళ్ళ వాళ్ళ అనుచరులకు పదవులు కట్టబెట్టడం వలెనే పార్టీకి నష్టం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే లు వనమా వెంకటేశ్వరావు, రేగా కాంతారావు, హరి ప్రియా, ఎమ్మెల్సీ తాత మధు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన మణుగూరు సిఐ ఓ ఛానల్ విలేకరి

**మణుగూరు,మహా:** ఏసీబీ వలలో మణుగూరు పోలీస్ సి.ఐ సతీష్ కుమార్ తో పాటు ఓ ఛానల్ లో పనిచేస్తున్న గోపి చిక్కారు. ఓ భూమి తగాదా విషయంలో రూ, 4 లక్షలు డిమాండ్ చేసి మూడు లక్షలు తీసుకుని మరో లక్ష ఇస్తుంటే సి ఐ అందుబాటులో లేకపోవడంతో విలేకరిని పంపించగా ఏ సి బి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా అతనిని పట్టుకుని విచారించగా మణుగూరు సి ఐ సతీష్ కుమార్ తీసుకోమన్నారని దీంతో సి ఐ సతీష్ కుమార్ ని అదుపులోకి తీసుకుని సుమారు 3 గంటల పాటు విచారణ జరిపి కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించారన్నారు.ఈ సందర్భంగా ఏసీబీ ఖమ్మం డిఎస్పీ రమేష్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. మణుగూరు కి చెందిన బేతంచర్ల వెంకటేశ్వర రావు అతని అల్లుడు కురాకుల శ్రీను దగ్గర నుండి ఓ భూమి వివాదం కేసు నుండి వారిని తప్పించేందుకు రూ 4 లక్షల డిమాండ్ చేసి మూడు లక్షల రూపాయల ఎవరికో అప్పు ఉన్నానని వారికి ఇప్పించి మరో లక్ష ఇచ్చే సమయంలో ఏ సి బి ని ఆశ్రయించారని..దీ%శీ%తో వారిని నేరుగా పట్టుకుని విచారణ జరిపి సి ఐ సతీష్ కుమార్, మధ్యవర్తి రిపోర్టర్ గోపి ని అరెస్ట్ చేశామని వెల్లడించారు.ఇదిలా ఉండగా కొద్ది రోజుల క్రితమే భద్రాచలంలో సి ఐ, అతని గన్ మెన్ తో పాటు మరో వ్యక్తిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.మణుగూరులో సోమవారం సి.ఐ పాటు ఓ విలేకరిని ఏసీబీ వలపన్ని పట్టుకోవడం చర్చనీయాంశంగా మారింది.



వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డిఎస్పీ రమేష్ బాబు




# రైతుల సమస్యలు తీర్చేందుకే భూ భారతి

**మణుగూరు,మహా:** మణుగూరు మండలం కిన్నెర కళ్యాణమండపంలో భూ భారతి చట్టంపై సోమవారం అవగాహన కార్యక్రమానికి నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లు మాట్లాడుతూ భూభారతి అవగాహన సదస్సును రైతుల సమక్షంలో ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ సూచనలు రైతులకి ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని భూ సంబంధిత సమస్యలతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, భవిష్యత్తులో సమస్యలు తలెత్తి కూడదనే, ప్రభుత్వం కొత్త చట్టం తెచ్చింది అన్నారు. భూ సమస్యలు మార్పులు చేర్పులు, మ్యుటేషన్, ఇతర సమస్యలకు ఈ భూభారతి చట్టం పరిష్కారం చూపుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ చట్టం రైతులకు మాత్రమే కాదని, రెవెన్యూ అధికారులకు కూడా ధైర్యం ఇచ్చిందన్నారు. సమస్య ఎంత తీవ్రమైనదైనా నాలుగు అంచెల్లో పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ చట్టంపై రైతులు, ప్రజలు అవగాహన కల్పించేందుకే సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమానికి భద్రాచలం ఆర్డీవో దామోదర్, అగ్రికల్చర్ ఏడిఓ తాతారావు, మణుగూరు ఎమ్మార్వో రాఘవ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య ,మండల కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ann తెలుగు

# డి.పి.వో వచ్చిన వేళ త్రాగు నీటి ఎద్దడి

## పంచాయతీ వర్కర్స్‌పై కొరవడిన అజమాయిషీ

- స్వంతపనులపై దృష్టి
- మిషన్ భగీరథ వస్తేనే త్రాగునీరు

**దమ్మపేట ,ఏప్రిల్21మహా:** మండల ప్రధాన కేంద్రంలో నీటి ఎద్దడి నెలకొంది. ప్రత్యేకంగా మార్కెట్ యార్డు పరిధిలో ఉన్న హైలెవల్ ట్యాంక్ చూస్తున్న పంచాయతీ కార్మికులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండటంతో...ఆడిందే.ఆట ,పాడిందే పాటగా త్రాగునీరు విడుదల చేస్తుంటాడనే విమర్శలు పూర్తి స్ధాయిలో ఉన్నాయి. ఏకంగా జిల్లా పంచాయతీ అధికారి మండల కార్యాలయంలో సోమవారం నీటి ఎద్దడి ,త్రాగునీటి సరఫరా ,ఇంకుడు గంతల నిర్మాణాలు వంటి కొన్ని సంక్షేమ కార్యక్రమాల గురించి గొప్పగా ప్రసంగిస్తుంటే..క్రింది స్ధాయి సిబ్బంధి మాత్రం ప్రజల కనీస అవసరాలతో ఆటలాడుకుంటున్నారు.వీరిపై అజమాయిషీ చేయాల్సిన పంచాయతీ అధికారులు కూడా కార్మికులు చెప్పిందే తప్పితే...ప్రజల సమస్యలు కంటపడని పరిస్థితి ఉంది.ఎప్పుడు త్రాగునీరు రాలేదన్నా...మిషన్ భగీరథ నీళ్ళు వదలడం లేదు కాబట్టే మీకు నీరు ఫుల్ గా ,ఫోర్స్ గా రాదంటూ డొంకతిరుగుడు సమాధానం చెప్పి తప్పించుకుంటూ ప్రజలను అసహనానికి గురిచేస్తున్నారని వివర్శిస్తున్నారు. ఉన్నత స్ధాయి అధికారులు కూడా సబలు ,సమావేశాలకే పరిమితం కాకుండా క్షేత్రస్ధాయిలో సమస్యలను గుర్తించి ప్రజా అవసరాలను తీర్చాలని పలువురు కోరుతున్నారు.

# గౌడ సంఘం కమలాపురం గ్రామ శాఖ ఎన్నిక

**ముదిగొండ ఏప్రిల్ 21 మహా:** మండలంలోని కమలాపురంలో గౌడ సంఘం గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌడ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులుగా మరికంటి కృష్ణ గౌడ్,ఉపాధ్యక్షులుగా కాసాని నరసింహారావు, సెక్రటరీగా కందిమల్ల కొండయ్య,కమిటీ సభ్యులుగా మరికంటి రామయ్యతోపాటు మరి కొంతమందిని సభ్యులుగా ఎన్నుకున్నారు



# ప్రభుత్వ పాఠశాలలే భావితరాలకు పట్టుగొమ్మలు



- ఇందిరమ్మ బడిబాట కార్యక్రమంలో ఎంఎల్‌ఏ
- అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రత్యేక నిధులు ఏర్పాటు
- ఏర్పాటు చేసిన మౌలిక వసతులను ప్రారంభించిన ఎంఎల్‌ఏ

**దమ్మపేట, ఏప్రిల్21మహా :** ప్రభుత్వ పాఠశాలల్లో నే విద్యార్థుల భవితవ్యం రూపుదిద్దుకుంటుందని ,దేశ నాయకులు ఎందరో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసి ఉన్నత విద్యను పొందారని అశ్వారావుపేట శాసన సబ్యులు జారె ఆదినారాయణ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని పలు ప్రభుత్వ విద్యాలయాలను సందర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యకు ప్రత్యేక నిధులు కేటాయిస్తు ,అమ్మ ఆదర్శ కమిటీ ల ద్వారా మంజూరు చేయబడిన నిధులతో నిర్మాణాలు చేపట్టిన పలు మౌలిక వసతుల ఆయన ప్రారంభించారు. ఇందిరమ్మ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంబించేందుకు వెళ్ళిన పలు ప్రభుత్వ విద్యాశాలల్లో పుష్పాలతో విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. మండలంలోని మొండివర్రె కాలనీ ,సరోజనాపురం ,నాచారం, చలమప్పగూడెం ,తొట్టిపంపు ,మొద్దులగూడెం ,వడ్లగూడెం గ్రామాలలో పర్యటించారు.



## విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టబడి ఉంది

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ,విశాలమైన ,ఆహ్లాదకరమైన వాతావరణం లో విద్యార్థులు చక్కని విద్యను అభ్యసించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుందన్నారు. పాఠశాలలను ప్రత్యేకంగా తానే పర్యవేక్షణ చేస్తానని ,అవసరమైన మేరకు వసతులు ఏర్పాటు చేస్తామన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పట్ల అవగాహన పెంపొందిచాలి

విద్యార్థుల తల్లిదండ్రుల కు ప్రభుత్వ పాఠశాలల పట్ల పూర్తి స్ధాయిలో అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రైవేట్ పాఠశాల ల వైపు విద్యార్థులు తమ దృష్టిని మరల్చకుండా ఉండేందుకు ఉపాధ్యాయుల కృషి అవసరమన్నారు. విద్యార్థుల కు ,పాఠశాలకు అవసరమైన సౌకర్యాలను అందజేసే భాధ్యత తన పై ఉందని ,అదేసమయంలో విద్యార్థుల ను సక్రమంగా ,క్రమశిక్షణతో మెరుగైన సమాజం కోసం తీర్చిదిద్దగలిగే గురుతర భాధ్యతలను ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు. మళ్ళీ పాఠశాలల పునఃప్రారంభం నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కీసరి లక్ష్మీ , ఎంపిడీవో.రవీంద్రరెడ్డి ,పంచాయతీ రాజ్ ఏ.ఇ.ఇ తేజావత్ జంకీలాల్ , కిషోర్. రావు గంగాధరరావు ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 22 (మహా):** భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో భూగర్భ జలాల పరిరక్షణ పై భూగర్భ జలాల పరిరక్షణ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గృహాలు, పరిశ్రమలు మరియు వ్యవసాయ క్షేత్రాల్లో ఇంకుడు గుంతలు మరియు ఫామ్ పౌండ్ లు విస్తృతంగా నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డ్రిప్ ఇరిగేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీ వస్తుందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో మరియు పట్టణాలలో నీరు ఎక్కడ నిలబడుతుందో, ఇంకుడు గుంతలు ఎక్కడ నిర్మించాలి అనేది గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని ఇంకుడు గుంతల నిర్మాణాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో లోని ప్రతి గృహంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఇంకుడు గుంతలు ఉచితంగా ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీలు పరిధిలో ఇంకుడు గుంతలు త్రవ్వినవారికి ఉచితంగా సిమెంట్ రింగ్ లు మరియు కవర్ షీట్ ను అందిస్తామని ఆయన తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో చేపట్టిన వారికి అధికారులు సన్మానం చేయాలని సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణం సరైన రీతిలో చేపట్టాలని నీరు ఇంకుడు గుంతలోకి వెళ్ళు విధంగా నిర్మాణాలు ఉండాలని ఆయన అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వసతి గృహాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు ఈ వేసవిలో చెరువుల్లో నీటి నిల్వలు తక్కువగా ఉంటాయని వాటిలో పూడిక తీయు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. చెరువుల్లోని పూడిక తీసిన మట్టిని రైతుల వ్యవసాయ పొలం కి ఉపయోగపడు చర్యలు చేపట్టాలని, ఆ వివరాలను రి జిస్టర్లు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. జిల్లాలోని దమ్మపేట, జూలూ రుపాడు, చంద్రుగొండ, సుజాతనగర్, చుంచుపల్లి మండలాల్లో 16 గ్రామాలలో భూగర్భ జలాలు తక్కువగా ఉన్నాయని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెద్ద ఎత్తున ఇంకుడు గుంతలు ఫామ్ పాండ్ నిర్మాణాలు చేపట్టే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వారంలో ఒకరోజు ఇంకుడు గుంతల తవ్వకానికి కేటాయించాలని అధికారులను ఆదేశించారు.

### నీరు కలుషితం కాకుండా తగిన చర్యలు

పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థాలు ద్వారా నీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్ ప్రదేశాలలో ఇంకుడు గుంతల నిర్మాణానికి తగిన ప్రదేశాలు గుర్తించాలన్నారు. నీటి వృధా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఒకటే మార్గమని ఇంకుడు గుంతలు త్రవ్వటం విస్తృతంగా చెట్లు నాటడం ద్వారానే భూగర్భ జలాలను పెంపొందించవచ్చును కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు మరియు ప్రజలు అందరూ భూగర్భ జలాలను పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణాలను జల్ సంచెయ్ జన్ భాగి దారి లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో భూగర్భ జల శాఖ ఏడి రమేష్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పబ్లిక్ హెల్త్ శాఖ ఈఈ రంజిత్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, అడిషనల్ డిఆర్డిఏ రవి మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా శ్రీనివాస రెడ్డి

**మహా భద్రాచలం:** శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఉద్యోగుల సంక్షేమ సంఘ నూతన కార్యవర్గం టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అన్నెం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా రవికుమార్ శర్మ, కోశాధికారిగా రాకేష్, గౌరవ అధ్యక్షులుగా మురళి కృష్ణమాచార్యులు, రామ స్వరూప్, స్థలశాయి, భవాని రామకృష్ణ శ్రావణ్, రవీందర్ కార్యవర్గ సభ్యులుగా సాయిబాబు నందా చమ్మరాజు,సతీష్, లక్ష్మణరావులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కత్తి శ్రీనివాస్ కిషోర్ విష్ణు చార్యులు తదితర ఆలయ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# విరిగిన రైల్వే గేటు... అగిన ట్రాఫిక్



**కారేపల్లి, మహా:** ఖమ్మం – ఇల్లందు ప్రధాన రహదారి గాంధీపురం రైల్వే గేటు సోమవారం విరిగింది. వేసిన రైల్వే గేటును తీస్తున్న క్రమంలో గేటు పోల్ విరిగటంతో గంట పాటు గేటుకు ఇరువైపుల వాహనాలు పెద్ద ఎత్తున నిలిచి పోయాయి. రైల్వే సిబ్బంది విరిగిన గేటుపోలును తొలగించిన అనంతరం గేటు నుండి వాహనాల రాక పోకలు యాధావిధిగా సాగాయాయి.

# అంగన్ వాడీ కేంద్రాల్లో సామూహిక శ్రీమంతాలు, అక్షరాభ్యాసాలు



**దమ్మపేట ,ఏప్రిల్ 21 మహా:** దమ్మపేట మండలంలోని అప్పారావుపేట, మల్లారం అంగన్వాడి కేంద్రాల్లో సోమవారం సామూహిక శ్రీమంతాలు, అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు దమ్మపేట సిడిపిఓ హేమలత హాజరై గర్భిణీ స్త్రీలకు పూలు పండ్లు అందజేసి ఆశీర్వదించారు, పిల్లలకు అక్షరాభ్యాసాల నిర్వహించి పలకలు అందజేశారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు బలవర్ధక ఆహారం తీసుకునే దానిపై అవగాహన కల్పించారు. గర్భిణీలు మంచి పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సాలమ్మ, అంగన్వాడి టీచర్లు స్రవంతి, అలివేలు, సత్య ,హేమ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జరిమానా

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21 (మహా):** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పరువురు వ్యక్తులకు జరిమానా విదిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు గురువారం తీర్పు చెప్పారు. కేసులు వివరాలు ఇలా.... పాల్వంచ టౌన్ ఎస్ఐ, డి. రాఘవయ్య వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక్కరు అతిగా మద్యం తాగి వాహనం నడుపుతున్న వ్యక్తికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు అయింది. కోర్టులో ప్రవేశపెట్టగా కేసులో నేరం అంగీకరించి జరిమానా చెల్లించడంతో పాటు ఈరోజు మూడు గంటల పాటు ప్రభుత్వ ఆసుపత్రి పాల్వంచలో మెడికల్ సూపరింటె%శీ%డెంట్ ఆదేశించిన సర్వీసులను చేయాలని ఆదేశించారు . మరియు కొత్తగూడెం త్రీటౌన్ పరిధిలో ఒకరికి జరిమానా విధించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ కె. నరేష్ వాహన తనిఖీలలో మద్యం త్రాగి వాహనాలు నడుపుతున్న 8 మందికి జరిమానా విధించారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్సై. జి.విజయ వాహన తనిఖీలలో ఒక వ్యక్తి వాహనాల రాకపోకలకు అంతరయం కలిగిస్తుందున కోర్టులో ప్రవేశపెట్టగా ఒక్కరికి జరిమానా విధించారు.

## గ్రామాల సమస్యలపై కార్యదర్శులకు వినతి

**కారేపల్లి, మహా:** గ్రామాల సమస్యలపై వారం రోజుల పాటు సర్వే నిర్వహించిన సీపీఐ(ఎం) వాటి పరిష్కారానికి నడుంబిగించింది. దానిలో భాగంగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళటానికి ముందుగా సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేసింది. చీమలపాడు, ఎర్రబోడు గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమస్యలతో కూడిన వినతి అందించి సమస్యలను పరిష్కరించాలని కోరింది. పంచాయతీలకు ప్రభుత్వం నిధులు ఇవ్వక పోవటంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని వినతిలో తెలిపారు. డ్రైనేజీ, వ్యవస్థ, అంతర్గత రహదారులకు ప్రజాప్రతినిధులకు అర్జీలు పెట్టిన మంజూరు కావటం లేదని తెలిపారు. పక్కా ఇండ్లు రాలేదు. రేషన్ కార్డులు లేక ప్రభుత్వం పథకాలు అందటం లేదని వారు వినతిలో పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 420 హామీలు పక్కనెపట్టి కనీసం ఆరుగ్యారంటీల్కెన అమలు చేస్తుందని ప్రజలు ఎదురుచూచిన ఫలితం కానరాలేదన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు రూ.2500 అమలు ఊసులేదన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వానికి విన్నవించాలని కోరారు. ఈసందర్బంగా నాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం 22న కారేపల్లి మండల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు వజ్జా రామారావు, నాయకులు యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్, పండగ కొండయ్య, కల్తీ రామచంద్రయ్య, కుర్సం శ్రీను, కరపటి సీతారాములు, రాందాస్, దొడ్డ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం కమలాపురం గ్రామ శాఖ ఎన్నిక




**ముదిగొండ ఏప్రిల్ 21 మహా:** మండలంలోని కమలాపురంలో గౌడ సంఘం గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌడ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులుగా మరికంటి కృష్ణ గౌడ్,ఉపాధ్యక్షులుగా కాసాని నరసింహారావు, సెక్రటరీగా కందిమల్ల కొండయ్య,కమిటీ సభ్యులుగా మరికంటి రామయ్యతోపాటు మరి కొంతమందిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిభిరం



**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలో మీనాక్షి కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరం విజయవంతమైంది. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో కంటి వైద్య శిభిరం ను నిర్వహించారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అతి తక్కువ ధరకు కంటి అద్దాలు అందించారు. అవసరమైన వారికి కంటి పరీక్షలు అవసరమైన వారిని గుర్తించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్..కె.శ్రీధర్ గౌడ్, డాక్టర్ ధనరాజ్, జక్కంపూడి లిఖిత, గ్రామ పెద్దలు గెల్లా జగన్మోహన్రావు, కాసాని నాగేశ్వరరావు, జెర్రిపోతుల అంజని, అనంతు సత్యనారాయణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.





**చింతకాని-ముదిగొండ మండలాలకు కొత్తరూపు**


**త్వరలో చింతకాని వ్యవసాయ మార్కెట్ నిర్మాణం**

**మాత్కేపల్లి, జగనాధపురం గ్రామానికి మార్కెట్ రూపంలో మహర్దశ**

**హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు.. భట్టికి జేజేలు**

# భట్టి విక్రమార్క మార్క్

**చింతకాని, ఏప్రిల్ 21(మహా):** చింతకాని, ముదిగొండ మండలాల అభివృద్ధి పథంలో మరో కీలక దశకు చేరుకుంది. చింతకాని,ముదిగొండ మండల పరిధిలో నూతన మార్కెట్ స్థలాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేయడం, అభివృద్ధి ప్రాధాన్యతకు నిదర్శనం అని రెండు మండలాల ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, మత్కేపల్లి రెవిన్యూ పరిధిలో గల సర్వే నెంబర్: 41 లో ఉన్న ప్రభుత్వ భూమిని మార్కెట్ నిర్మాణం కోసం ఎంపిక చేయడాన్ని స్థానిక ప్రజలు ఆనందంతో స్వాగతించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో ఈ కల సాకారమైందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భట్టికి జేజేలు పలుకుతున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు ఈ అంశంపై భట్టి విక్రమార్క తో ప్రత్యేకంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణపై మార్గదర్శ కాలను రూపొందించారు. భవన నిర్మాణానికి అవసరమైన అనుమ తులు, నిధుల కేటాయింపు కొరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు ఇచ్చారు.



# ప్రజావాణి పట్టదా..?

## గ్రీవెన్స్ డే కి గైర్హాజరైన కొందరు అధికారులు.. ప్రభుత్వ లక్ష్యం నీరుగార్చే ప్రయత్నం

**కూసుమంచి, ఏప్రిల్ 21,మహా :** ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు, ప్రజలకు అధికారులందరు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణికి కొందరు అధికారులు దూరంగా ఉంటున్నారు. కూసుమంచి మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు హాజరవ్వడం లేదు. వారు అసలు కార్యక్రమానికి నెలలో ఎన్నిసార్లు హాజరవుతున్నారనేది కూడా అంతుబట్టకుండా ఉంది. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరుకావడం లేదు. మండల కార్యాలయానికి వచ్చిన బాధితులు, మండల ప్రజలు అధికారులకు సంబంధిత అధికారులు అందుబాటులో ఉండకపోవడం వల్ల ప్రజలు మండిపడుతున్నారు. మండలంలోని అనేక గ్రామాలలో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి , చాలా గ్రామాల్లో పనులు గుర్తించాల్సి ఉంది. ప్రజలు వినతి చేసే అవకాశం ఉంది. అలాంటప్పుడు గ్రీవెన్స్ డే కు ఆ శాఖకు సంబంధించిన అధికారి, లేదా ఉద్యోగి హాజరు కావాలి. మండలంలో నిర్వహించబడుతున్న ప్రతి డిపార్ట్ మెంట్ నుంచి తమ శాఖ ప్రతినిధిగా హాజరు కావాల్సిన అధికారుల ప్రజావాణి పట్ల అలసత్వం వహించడంపై విమ్మర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు ప్రజలకు, ప్రభుత్వానికి జవాబుదారీ తనంగా ఉండాల్సింది, ప్రజలకు అందుబాటులో లేకపోవడంపట్ల మండలప్రజలలో అసహనం వ్యక్తం అవుతుంది. అంతేకాకుండా ఆర్ అండ్ బీ శాఖ నుంచి ఏ ఒక్కరు ప్రతి సోమవారం ప్రజావాణి పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ విషయంపై కొన్ని వార్త పత్రికలలో కథనాలు వచ్చినా సంబంధిత అధికారుల్లో మార్పులేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిపై విచారణ జరిపించి, గైర్హాజరు అవుతున్న అధికారులకు నోటీసులు ఇచ్చి, చర్యలు తీసుకోవాలని మండలప్రజలు కోరుతున్నారు.

# దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

## ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థులు: జయరాజు

**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలోని రావోజీ తండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన ఊడుగు సుధాకర్ రావు అనిత దంపతులను మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.పేరుపల్లి స్కూల్ కాంప్లెక్స్ లో సోమవారం జరిగిన ఈ పదవి విరమణ సన్మాన మహోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి జయరాజు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక చైతన్యం విద్యా బోధన ద్వారా మాత్రమే తెలుస్తుందని,ఉపాధ్యాయుని నిర్విరామ కృషికి వారి వద్ద నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడమే అందుకు ప్రత్యక్ష నిదర్శనం అన్నారు.సర్వీసు మొత్తంలో అత్యంత తక్కువ సెలవులు ఉపయోగించిన ఉపాధ్యాయుడిగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు సుధాకర్ రావు అని ప్రత్యేకంగా ప్రశంసించారు.విద్యా సేవ అంటే చిట్ట చివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమేనని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.అనంతరం సుధాకర్ రావు అనిత దంపతులను ఘనంగా శాలువాలతో సన్మానించి మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.



# గాలికుంటు టీకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కామేపల్లి ఏప్రిల్ 21 - మహా:** గాలికుంటు టీకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పశువైద్యాధికారి నాగులు అన్నారు , సోమవారం మండల పరిధిలోని ఊట్కూరు గ్రామంలో గాలికుంటు టీకాను పశువులకు వేయడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు సీజనల్ ద్వారా వచ్చే వ్యాధులు కట్టడి చేయాలి అంటే రైతులకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు, అందుకు ముందస్తు చర్యగా గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలకు వంటి జంతువులకు ప్రాథమికంగా టీకా వేయించుకోవడం ఉత్తమమైన మార్గమని



సూచించారు, తదుపరి వ్యాధులపై స్థానిక వైద్యశాల ద్వారా సలహాలు తీసుకుని వైద్య చికిత్స తీసుకోవచ్చునని తెలిపారు,పశువుల జీవనం విధానంపై వ్యాధులపై అవగాహన కలిగి ఉండడం మంచిది అన్నారు,ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రాంబాబు, శిరీష, కార్తీక్,వంశీ,లక్ష్మయ్య, ధర్మ,స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు

# గులాబీ పండుగకు తరలిద్దాం

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు

**కారేపల్లి, మహా:** వరంగల్ ఎల్కతుర్తిలో జరుగు గులాబీ పండుగగు ప్రజలను భారీగా తరలిద్దామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు లు అన్నారు. సోమవారం కారేపల్లి క్రాస్ రోడ్‌లో సిద్దం నాగయ్య నివాసం జరిగి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై ప్రజలు ఏకతాటిపైకి తెచ్చి వలస పాలకుల ఏలిక నుండి ప్రజలను విముక్తి చేసిన బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు అయిన సందర్భంగా ఈ నెల 27న వరంగల్లోని ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభకు ఏర్పాటు చేశామన్నారు. ఈ సభకు వైరా నియోజకవర్గం నుండి భారీగా ప్రజలు తరలివెళ్లేందుకు స్థానిక పార్టీ నాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. గులాబి పండుగ వేడుకల్లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం చేయటం ద్వారా ప్రజావ్యతిరేక కాంగ్రెస్ పాలనకు హెచ్చరిక చేయాలని కోరారు. సభకు వెళ్లే రోజు ప్రతీ గ్రామంలో గులాబీజెండాలను ఎగురువేయాలని కోరారు. ఈసమావేశంలో ఆత్మకమిటీ వైరా నియోజకవర్గ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ సొసైటీ సభ్యుడు ఆడప పుల్లారావు, బీఆర్ఎస్ నాయకులు బానోత్ రాందాస్ నాయక్, దాచేపల్లి కఅష్ణారెడ్డి, మద్దెబోయిన సత్యనారాయణ, సిద్దంసెట్టి పెద్దనాగయ్య తదితరులు పాల్గొన్నారు.





## క్రీడా నైపుణ్యం పెంచుకుంటేనే రాణింపు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21 (మహా):** గ్రామ, పట్టణ స్థాయి క్రీడాకారులు తాము ఎంచుకున్న క్రీడపై నైపుణ్యాన్ని పెంచుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని కొత్తగూడెం శాసన సభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో జరిగిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడా కారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ యువత క్రీడా, సాంస్కృతిక రంగాలపై ద్రుష్టి సారించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసం, శరీర దారుఢ్యం పెంచడమే కాకుండా ప్రజల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని అన్నారు. యువత అసాంఘిక శక్తులవైపు ఆకర్షితులు కాకుండా భవిషత్తును తీర్చి దిద్దికోవాలని సూచించారు. క్రీడా కారులను ప్రోత్సహించేందుకు క్రీడా మైదానాల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించడం జరిగిందని, మరిన్ని నిధులు కేటాయించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. క్రీడాకారులు గెలుపు, ఓటమిని సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడల నిర్వాహకులు కూనంనేనిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కందుల భాస్కర్, భూక్య శ్రీనివాస్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, తోట రాజు, దాసరి శ్రీను, బొంకూరి పరమేష్, నిర్వాహకులు స్టార్లిన్, నరేందర్, జేమ్స్, సాయి, బిట్టు, సంతోష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల సమస్యలపై కార్యదర్శులకు వినతి



**కారేపల్లి, మహా:** గ్రామాల సమస్యలపై వారం రోజుల పాటు సర్వే నిర్వహించిన సీపీఐ(ఎం) వాటి పరిష్కారానికి నడుంబిగించింది. దానిలో భాగంగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళటానికి ముందుగా సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేసింది. చీమలపాడు, ఎర్రబోడు గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమస్యలతో కూడిన వినతి అందించి సమస్యలను పరిష్కరించాలని కోరింది. పంచాయతీలకు ప్రభుత్వం నిధులు ఇవ్వక పోవటంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని వినతిలో తెలిపారు. డ్రైనేజీ, వ్యవస్థ, అంతర్గత రహదారులకు ప్రజాప్రతినిధులకు ఆర్జీలు పెట్టిన మంజూరు కావటం లేదని తెలిపారు. పక్కా ఇండ్లు రాలేదు. రేషన్ కార్డులు లేక ప్రభుత్వం పధకాలు అందటం లేదని వారు వినతిలో పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 420 హామీలు పక్కనెపట్టి కనీసం ఆరుగ్యారంటీల్కెన అమలు చేస్తుందని ప్రజలు ఎదురుచూచిన ఫలితం కానరాలేదన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు రూ.2500 అమలు ఊసులేదన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వానికి విన్నవించాలని కోరారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం 22న కారేపల్లి మండల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సబ్యులు వజ్జా రామారావు, నాయకులు యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్, పండగ కొండయ్య, కల్తీ రామచంద్రయ్య, కుర్సం శ్రీను, కరపటి సీతారాములు, రాందాస్, దొడ్డ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా కర్నాటి కవిత

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21 (మహా):** తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు కర్నాటి కవిత కొత్తగూడెం మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి (ఫస్ట్ అడిషనల్ అసిస్టెంట్ సెషన్ జడ్జి)గా నియమితులయ్యారు. ఈ మేరకు నాంపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నుండి బదిలీపై సోమవారం కొత్తగూడెం కోర్టు కు వచ్చిన ఆమె..బాధ్యతల స్వీకరించారు . అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.





# సీతారాములను దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

**భద్రాచలం - మహా:** తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ ప్రముఖ నేత కల్వకుంట్ల కవిత సోమవారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి ఆమె రాగానే అర్చకులు, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. పూజారుల వేద ఘోషల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత తో పాటు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, హరిప్రియ, చంద్రావతి, దిండిగడ్డ రాజేందర్, రామ్మూర్తి తదితరులు కూడా శ్రీ సీతారాముల వారి దివ్య దర్శనాన్ని పొందారు. దర్శనం అనంతరం శ్రీ లక్ష్మీ తాయారమ్మ వారి ఆలయంలో వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కవిత అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ పుణ్యదినాన శ్రీ సీతారాముల ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, ఐశ్వర్యం చేకూరాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆకాంక్షించారు.

### న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ కార్పస్ ఫండ్ పెంపు కోసం

# న్యాయవాదుల సంతకాల సేకరణ

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21 (మహా):** న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ కార్పస్ ఫండ్ ను 100 కోట్ల నుంచి 500 కోట్లకు పెంచాలని కోరుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి అందచేసే వినతి పత్రం పై న్యాయవాదుల సంతకాలను ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఏ.ఐ.ఎల్.యు. బాధ్యులు కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో సేకరించారు. తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదులకు 2019 లో జాబితాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర అడ్వకేటస్ వెల్ఫేర్ ట్రస్ట్ వారు మెడికల్ ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు న్యాయవాదులకు జారీ చేస్తున్నారని, 2019 తరువాత చనిపోయిన న్యాయవాదుల పేరిట కూడా ప్రీమియం చెల్లిస్తూ కార్డులు జారీ చేస్తున్నారని, దీనివల్ల ఇన్సూరెన్స్ కంపెనీకి



లాభం, న్యాయవాదులకు నష్టం కలుగుతున్నదని, కనుక ప్రస్తుతం న్యాయవాదులుగా కొనసాగుతున్న వారి జాబితాను, అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ వారు బార్ కౌన్సిల్ నుంచి తెప్పించుకొని, బార్ అసోసియేషన్ల నుండి ఖాయం చేసుకొని, చనిపోయిన వారి పేర్లను తొలగించాలని, 2019 తరువాత నమోదైన న్యాయవాదులందరికి మెడికల్ ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు జారీ చేయాలని ఏ.ఐ.ఎల్.యు. నాయకులు డిమాండ్ చేశారు. ప్రస్తుతమున్న రెండు లక్షల రూపాయల భీమా పరిమితిని పది లక్షల రూపాయలకు పెంచాలని, న్యాయవాదుల తల్లి తండ్రులకు కూడా హెల్త్ కార్డులు జారీ చేయాలని, ప్రసవం తో సహా అన్ని చికిత్సలకు హెల్త్ కార్డులు వర్తింప చేయాలని, చనిపోయిన న్యాయవాదులకు కూడా పది లక్షల రూపాయలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, వయోపరిమితితో నిమిత్తం లేకుండా న్యాయవాద కుటుంబ సభ్యులందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలని, తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్టు ఉన్న 100 కోట్ల రూపాయల పై వచ్చే వడ్డీ హెల్త్ కార్డుల జారికి సరిపోనందున మరొక 400 కోట్ల రూపాయలు న్యాయవాదుల సంక్షేమ ట్రస్టు కు కేటాయించాలని, వినతి పత్రంలో కోరారు.

# భూ భారతి హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం

## ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం, ఏప్రిల్ - 21:మహా: భూ సమస్యల పరిష్కారానికి, భూ హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశ పెట్టిందని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. స్థానిక డిపిఆర్సీ భవనంలో ఖమ్మం అర్బన్ మండలానికి సంబంధించి సోమవారం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో నగర మేయర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భూ హక్కుల రికార్డు సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సవరణ, సాదా బైనామా సమస్యల పరిష్కారం వంటి అవకాశాలు భూ భారతి చట్టంలో ఉన్నాయని, అధికారులు అందించిన ఆర్డర్ పై ఫిర్యాదు ఉంటే అప్పీల్ చేసుకునే వ్యవస్థ ఉందని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థలో ఏవైనా సవరణలు చేయాలంటే రెవెన్యూ అధికారులకు అవకాశం లేదని, కలెక్టర్ కు మాత్రమే అధికారం ఉండేదని, భూ భారతి చట్టం ద్వారా ఇప్పుడు ఇరువురు సవరణ చేయుటకు అవకాశం ఏర్పడిందని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, భూ భారతి చట్టం రూల్స్ ఏప్రిల్ 14, 2025 న తీసుకురావడం జరిగిందని, ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ




రికార్డులు, భూ భారతి చట్టంలో కొనసాగుతాయని, భూ హక్కులకు సంబంధించి ఫిర్యాదులు ఏవైనా ఉంటే మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టం తీసుకొని రావడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చాలా మందితో చర్చించి, డ్రాఫ్ట్ బిల్లుపై ప్రజల అభిప్రాయాలను తీసుకున్న తర్వాత తుది భూ భారతి చట్టం కార్య రూపం దాల్చిందని అన్నారు. ప్రతి మండలంలో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, చట్టంపై వచ్చే సందేహాలు, సూచనలు ప్రభుత్వానికి అందిస్తామని అన్నారు. ప్రజల సౌకర్యం కోసం అవసరమైన మార్పులను తీసుకొని వస్తామని అన్నారు. భూ భారతి చట్టం అమలులో వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు ముందస్తుగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద అమలు చేస్తున్నామని తెలిపారు. మన జిల్లా నేలకొండపల్లి మండలంలో పైలట్ ప్రాజెక్ట్ జరుగుతుందని, ప్రతి గ్రామం లో రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయని అన్నారు. భూ హక్కుల నిర్వహణ చాలా కీలకమైన అంశమని అన్నారు. భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టం కీలక అంశాలు, చట్ట ప్రత్యేకతలు, పొందుపర్చబడిన ప్రయోజనాల గురించి అదనపు కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. చట్టంపై రైతులు అడిగిన సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కె. వెంకటేశ్వర రావు, కార్పొరేటర్ కమర్తపు మురళి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవి కుమార్, ఆర్ఐ లు వహీద్, సాయి నరేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా

మహా భద్రాచలం: ద్విచక్ర వాహనం పై నిషేధిత గంజాయిని తరలిస్తున్న వ్యక్తులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీమ్ గత రెండు రోజులుగా భద్రాచలంలో మాటువేసి సోమవారం ఆర్ టి ఏ చెక్ పోస్ట్ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనం పై 11.150 గ్రాములు ఎండు గంజాయిని తరలిస్తూ పట్టుబడ్డారు. గంజాయిని, వాహనాన్ని స్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.



## విద్యుదాఘాతంతో రెండు ఆవులు మృతి

కామేపల్లి, ఏప్రిల్ 21 - మహా: విద్యుదాఘాతంతో రెండు ఆవులు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాత లింగాల గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకుంది. బాధితులు బానోత్ నాగ, లకావత్ శ్రీను ల కథనం మేరకు



వివరాలు ఇలా ఉన్నాయి. గోవింద్రాల గ్రామానికి చెందిన బానోతు నాగ, లకావత్ శ్రీనుల ఆవులు మేతమేసేందుకు వెళ్లగా ఆదివారం రాత్రి గాలి వాన బీభత్సంతో విద్యుత్ తీగలు కింద పడిపోవడంతో మేతకు వెళ్లిన ఆవులకు విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే రెండు ఆవులు మృతి చెందాయి. గమనించిన సమీప రైతులు విద్యుత్ అధికారులకు తెలియజేయడంతో సరఫరాను నిలిపివేయడం జరిగింది .రెండు ఆవులు సుమారు రూ లక్ష విలువ ఉంటుందని బాధిత రైతులు తెలిపారు. స్థానిక పశు వైద్య సిబ్బంది పశువులకు పోస్టుమార్టం నిర్వహించి విద్యుత్ శాఖ నివేదిక అందించారు.సంఘటన స్థలానికి తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి పరిశీలించారు. అనంతరం విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులతో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకున్నారు. ఘటన స్థలానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి మాజీ ఎంపీటీసీ రాం రెడ్డి జగన్నాథరెడ్డి స్థానిక రైతులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నేలకొండపల్లి, ఏప్రిల్ 21 మహా: అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ ఏసీడీపీవో రత్నకుమారి సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం పోషణ పక్షం



కార్యక్రమం ను నిర్వహించారు. గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన్న కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ను తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన వంటలను తినాలని అన్నారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం పౌష్టికాహారం ను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మీకుమారి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు. ఆయా లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో పర్నీచర్ దగ్ధం

నేలకొండపల్లి, ఏప్రిల్ 21 మహా: మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగింది. ఓ ఇంట్లో పర్నీచర్ పూర్తిగా దగ్ధమైంది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన చింతకాయల సురేష్ అనే వ్యక్తి ఇంట్లో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. ఇంట్లో హీటర్ పెట్టి....స్విచ్ బంద్ చేయటం మరిచిపోయారు. దీంతో మంటలు వ్యాపించి అగ్నిప్రమాదం జరిగింది. ఇంట్లో ఉన్న వాషింగ్ మిషన్, ఇతర పర్నీచర్ కాలిపోయాయి. ఇంటికి నిప్పు అంటుకుంది. మంటలు ఎగిసిపడుతుండటంతో స్థానికులు స్థానిక ఫైరింజన్ కు సమాచారం ఇవ్వటంతో స్పందించారు. సకాలంలో సిబ్బంది ఘటనా స్థలం కు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రూ. 1.50 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలుస్తుంది.

## చిన్నారుల్లో హ్యాండ్ వాష్ పై అవగాహన

అశ్వారావుపేట, ఏప్రిల్ 21, మహా: మండలంలోని జమ్మిగూడెం సెక్టార్ పరిధిలోని పాపిడి గూడెం గ్రామంలో పోషణ పక్షం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ హ్యాండ్ వాష్



ప్రాముఖ్యతను వివరించారు. అలాగే తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలున్న ఆహార పదార్థాల ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వరలక్ష్మి మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్య భద్రత కోసం పోషకాహారం ఎంత అవసరమో వివరించారు. స్థానికంగా అందుబాటులో ఉండే సులభమైన పదార్థాల ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందించవచ్చని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో పోషణపై ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశంతో ర్యాలీ నిర్వహించారు.

## జవాబుదారీతనం పెంచేందుకు

# భూ భారతి చట్టం



**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 మహా:** రైతులకు జవాబుదారీతనం ను పెంచేందుకే భూ భారతి చట్టం ను ప్రవేశపెట్టినట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి లు పేర్కొన్నారు. మండలం లోని కోరట్లగూడెం, అప్పలనరసింహాపురం, రాజారాంపేట గ్రామాలలో సోమవారం గ్రామ సభలు నిర్వహించారు. అప్పలనరసింహాపురం లో వివిధ సమస్యల పై 92, రాజారాంపేట లో 55, కోరట్లగూడెం లో 98 దరఖాస్తులను అందించారు. గ్రామ సభలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిష్టర్ నమోదు ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతుల వద్ద కు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్యల పై దరఖాస్తులు వస్తున్నాయి అని ఆరా తీశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడారు.. భూ భారతి చట్టం పై క్షేత్ర స్థాయిలో ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందని అన్నారు. గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, తఫ్జల్ హుస్సేన్. డిప్యూటీ తహాశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవి, గ్రామ పెద్దలు బచ్చలకూరి నాగరాజు,, కొత్తపల్లి సుబ్బారావు, షేక్ లాల్పాషా, షేక్ మహుబూబు బాషా, బచ్చలకూరి సత్యం, బచ్కలకూరి ప్రసాద్ పాల్గొన్నారు.

## 3 రోజులలో...32 మంది విద్యార్థులు..!

**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 మహా:** స్థానిక ఉపాధ్యాయులు కృషి...శ్రమ.. వారి గుర్తింపు తో ప్రవేట్ పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల వైపు పరుగులు తీస్తున్నారు. స్థానిక ఉపాధ్యాయుడు తన కూతురు ను అదే బడిలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు.. దీంతో గ్రామంలో తల్లిదండ్రులు పాఠశాలలో చేర్పించేందుకు ఆసక్తి చూపారు. ఖమ్మం జిల్లా సరిహద్దు గ్రామమైన నేలకొండపల్లి మండలం లోని కట్టుకాచారం ప్రాధమికొన్నత పాఠశాల ఉపాధ్యాయులు ముందస్తు బడిబాట కార్యక్రమం ను ప్రారంభించారు. ఉదయం పాఠశాల కు ముందు.... సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన తరువాత గ్రామంలో విస్తృతంగా ప్రచారం 'చేశారు. ముందుగా ఆ పాఠశాలలో ఉపాధ్యాయుడు గా పని చేస్తున్న ఇటిక్యాల సురేష్ తన కూతురు ఇటిక్యాల ఆరాధ్య ను తన పాఠశాలలో . చేర్పించారు. ఆ తరువాత గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రుల ఇళ్లకు వెళ్లి వారిని ఒప్పించారు. మూడు రోజులలోనే 32 మంది ని పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. ప్రస్తుతం పాఠశాలలో 60 మంది విద్యార్థులు ఉన్నారు. సోమవారం స్థానిక అంగన్వాడీ ఆయా, పంచాయతీ కార్యాలయంలో పని చేసే సిబ్బంది పిల్లలను బడిలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామదాసు, ఇటిక్యాల సురేష్, ఎన్.కళ్యాణి లు మాట్లాడారు... గ్రామంలోని మొత్తం విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. తల్లిదండ్రులు సహకరిస్తున్నారని అన్నారు. కోదాడ లోని ఓ ప్రవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అంతా స్థానిక బడిలో చేర్పించే కార్యక్రమంలో 32 మంది చేర్పించినట్లు తెలిపారు. వారి ఉద్దేశ్యం ను సాధించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.





## యువతకు ఉపాధి కల్పన కోసం

# మూడంచెల వ్యూహం అమలు

### డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం, ఏప్రిల్ -21:మహా:** కోరి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పన కోసం ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. 5 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో సోమవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఉద్యోగ మేళాలో 100కు పైగా కంపెనీలు పాల్గొని, 5 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా పాలకులు యువత ను నిర్లక్ష్యం చేశారని, యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా మొదట పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రక్షాళన చేసి జాబ్ కేలండర్ విడుదల చేసామని, మొదటి దశలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 56 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలోనే మరో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని అన్నారు. రెండవ దశలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న గ్లోబలైజేషన్ లో భాగంగా వస్తున్న మార్పులను అలవర్చుకొని బహుళ జాతుల సంస్థలకు రాష్ట్రంలో అవసరమైన వనరులు కల్పించి భారీ ఎత్తున పెట్టుబడులు, వీటి ద్వారా యువతకు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు సాధిస్తున్నామని అన్నారు. మూడవ దశలో ఉపాధిని ప్రోత్సహించేందుకు 9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యువతకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని, స్వయం ఉపాధి కోసం ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు కేటాయించామని అన్నారు. చదువు పూర్తి చేసుకున్న వారు ఖాళీగా ఉండకుండా, సొంత ఆదాయంతో ముందడుగు వేసేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని, ఇక్కడ ఉద్యోగం పొందిన వారు ఇక్కడితోనే ఆగిపోకుండా ఇది మొదటి మెట్టుగా భావించి వచ్చిన జీతంతో వారి జీవితంలో పెట్టుకున్న గొప్ప లక్ష్యాలను సాధించాలని సూచించారు. నేడు మధిర పట్టణంలో నిర్వహించే జాబ్ మేళా ద్వారా ఒకే రోజు 5 వేల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. యువత రాష్ట్రానికి గొప్ప వనరు అని, రాష్ట్ర జిడిపి పెరుగుదలకు, కుటుంబ బాగు కోసం, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. ఖాళీగా ఉండే యువత సంఘ విద్రోహ శక్తులకు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని, చివరి వయసులో తల్లిదండ్రులను బాధపడకుండా చూసుకోవాలని, యువత సన్మార్గంలో నడిచేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్రంలోని యువతకు అవసరమైన స్కిల్ అందించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 65 ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసిందని అన్నారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ఆలోచనతో 60 యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి ఒకేసారి 11 వేల 600 కోట్ల నిధులను కేటాయించిందని, ఈ పాఠశాలల ద్వారా నాలుగో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అప్ గ్రేడ్ చేసి అన్ని వసతులు కల్పిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించేందుకు మనపై నమ్మకం ఉండడం చాలా ముఖ్యమని, చిన్న ఉద్యోగమైన మనం చేరితే మనలో విశ్వాసం పెరుగుతుందని, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇది తోడ్పాటు అందిస్తుందని అన్నారు.




## శాఖ గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ

మహా భద్రాచలం: భద్రాచలం శాఖ గ్రంథాలయానికి ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవ రెడ్డి ద్వారా సదా లత కుటుంబ సభ్యులు ఇంజనీరింగ్ విభాగంలో సుమారు 25వేల రూపాయల విలువ కల సి ఈ సి పుస్తకాలు లైబ్రేరియన్ జానీ కి అందజేశారు. మాధవ రెడ్డి మాట్లాడుతూ,గతంలో కూడా గ్రంధాలాయానికి పుస్తకాలతో పాటు ఫ్యాన్స్ అందజేయడం జరిగిందని,ఈ గ్రంథాలయం లో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు పోలీస్ కానిస్టేబుల్ గా వీఆర్వోలుగా గ్రూప్ 3 గ్రూప్ 4 ఉద్యోగులుగా ఈ పది సంవత్సరాలలో చాలామంది ఉద్యోగాలు సాధించటం చాలా గొప్ప విషయమని ఇంకా ఎంతో మందికి ఈ పుస్తకాలు దోహదపడతాయని అన్నారు.




## అటవీశాఖ అధికారుల అత్యుత్సాహం..

చర్ల, మహా చర్ల: మండలం పులి గుండాల గ్రామంలో మిడియం లక్ష్మీ అనే గిరిజన మహిళా రైతు ఒక సంవత్సరం క్రితం పొలంలో అధికారుల అనుమతితో బోరు దింపడం జరిగింది. ఆ పర్మిషన్ లెటర్ తీసుకొని చాలామంది ఆదివాసి గిరిజన రైతులు పోడు భూముల్లో బోర్లు వేయడం జరిగింది.కానీ ఈ నెల19 న పారెస్ట్ బీట్ ఆఫీసర్ మధ్యాహ్నం దౌర్జన్యం గా పగులగొట్టి రాళ్లు వేయడం జరిగిందని..ప్రతిసారి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆదివాసి గిరిజన రైతులపై ఏదో ఒక విధంగా ఏదో ఒక విషయంపై ఎక్కడో అక్కడ ప్రతిసారి ఏదో ఒక విధంగా కక్షపూరితంగా ఇబ్బంది గురి చేస్తున్నారని గిరిజన రైతులు వాపోతున్నారు. అనుమతి ఇచ్చినా కూడా వాటిని పూడ్చిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సోమవారం చర్ల మండలం రాళ్లగూడెం గ్రామంలో ఆదివాసీ గిరిజన రైతులు రాస్తారోకో నిర్వహించారు.రాస్తారోకో సందర్భంగా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఆదివాసీ గిరిజన రైతులు చేస్తున్న ఆందోళన వద్దకు రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య చేరుకుని గిరిజన రైతుల పట్ల కర్కశంగా ప్రవర్తించిన అటవీశాఖ ఉద్యోగిపై విచారణ చేపట్టాలని ఆదేశించారు.దీంతో గిరిజన రైతులు ఆందోళన విరమించారు.



## బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు కదలిరండీ



కారేపల్లి, మహా: ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ బహిరంగసభకు కారేపల్లి మండలం నుండి భారీగా కదలి రావాలని ఉద్యమకారులు భూక్యా చందు నాయక్. శ్రేణులకు. ఉద్యమకారులకు పిలుపు నిచ్చారు. కారేపల్లి లో ఆదివారం చందు నాయక్ మాట్లాడుతూ లక్షలాది మంది ప్రజలతో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సభను వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే %దీ=నా% పార్టీ ఇన్చార్జి బాణోత మదన్ లాల్ ఆధ్వర్యంలో విజయవతము చేయాలి అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు దిశగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కృషి చేసే దిశగా ఆ బహిరంగ సభలో నాయకులు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. కావున మండలంలోని బిఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు, అందరూ హాజరై బిఆర్ఎస్ 25వ ఆవి ర్భావ బహిరంగ సభను కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎం.ఎల్.ఏ.



దమ్మపేట ,ఏప్రిల్ 21 మహా : మండలపరిదిలోని నాచారం గ్రామంలో సోమవారం అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పర్యటించారు. పర్యటనలో భాగంగా గిరిజన కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. తేమశాతం ,తూనికలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు ,కాంగ్రెస్ నాయకులు యరగొర్ల రాధాకృష్ణ ,పర్వతనేని ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిభిరం

నేలకొండపల్లి, ఏప్రిల్ 21 మహా: మండల కేంద్రంలో మీనాక్షి కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరం విజయవంతమైంది. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో కంటి వైద్య శిభిరం ను నిర్వహించారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అతి తక్కువ ధరకు కంటి అద్దాలు అందించారు. అవసరమైన వారికి కంటి పరీక్షలు అవసరమైన వారిని గుర్తించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్..కె.శ్రీధర్ గౌడ్, డాక్టర్ ధనరాజ్, జక్కంపూడి లిఖిత, గ్రామ పెద్దలు గెల్లా జగన్మోహన్రావు, కాసాని నాగేశ్వరరావు, జెర్రిపోతుల అంజని, అనంతు సత్యనారాయణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ వీడులో సామూహిక సీమంతాలు

కూసుమంచి, ఏప్రిల్ 21, మహా: తిరుమలాయపాలెం ప్రాజెక్ట్ కూసుమంచి మండలం నాయకన గూడెం సెక్టార్ పరిధిలో పోషణ పక్షంలో భాగంగా సామూహిక సీమంతాలు అన్నప్రాసనలు అక్షరాభ్యాసం ఫుడ్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుమలాయపాలెం ప్రాజెక్టు సీడీపీఓ కవిత గర్భిణీలను ఉద్దేశించి ప్రసంగిస్తూ 1000 రోజుల ప్రాముఖ్యత గర్భిణీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఐఎఫ్ఏ రక్తహీనత వీటన్నిటి గురించి వివరించడం జరిగింది... అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూసుమంచి మండలం ఎమ్మార్వో కరుణశ్రీ గర్భిణీలు బాలింతలు పిల్లలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి వివరించారు.. అలాగే నాయకన గూడెం సబ్ సెంటర్ డాక్టర్ ఆశ మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవలసిన ఐరన్ ,కాల్షియం టాబ్లెట్స్, గర్భిణీల ఏఎన్సీ ల గురించి వివరించారు. హాజరైన వారందరి చేత పోషణప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి , ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అంగన్వాడీ టీచర్స్ ,భగత్ వీడు తండా ప్రైమరీ స్కూల్ టీచర్స్ పంచాయతీ సెక్రటరీ, ఏఎన్ఎం పాల్గొన్నారు..

పాలేరు సెక్టారులో..

పాలేరు సెక్టార్ పరిధిలో పోషణ పక్షంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం ఫుడ్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుమలాయపాలెం ప్రాజెక్టు సీడీపీఓ కవిత, కూసుమంచి మండలం మెడికల్ ఆఫీస్ సాయి, పాలేరు సబ్ సెంటర్ ఏఎన్ఎం, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ పుష్పవతి, రమాదేవి,సువర్చల,ఉమ, అంగన్వాడీ టీచర్స్, పంచాయతీ సెక్రటరీ హరీష్,సైదులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్స్,హెల్త్ సూపర్వైజర్ కిరణ్, గ్రామంలో ఉన్న పెద్దలు పాల్గొన్నారు..

